# పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుకొనుటెట్లు ?

# How To Receive the Baptism with the Holy Spirit

BILL SUBRITZKY

# పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుకొనుటెట్లు ?

BILL SUBRITZKY

Pastor Peter Yeluchuri
FULL GOSPEL CHURCH
YELESWARAM - 533 429. AP, S. India.

# విషయ సూచిక

## ( I N D E X )


| | | |
|---|---|---|
| 1) | వివరణ | 1 |
| 2) | పరిశుద్ధాత్మ బాప్తిస్మమందున్న ముఖ్యఉద్దేశ్యము | 3 |
| 3) | పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువారు ఎవరు ? | 5 |
| 4) | ప్రభు నిప్పుడెక్కడ నుండెను | 5 |
| 5) | ఈ అనుభవ మెప్పుడు సంభవించెను | 6 |
| 6) | ఈ అనుభవమును నూతన నిబంధన గ్రంథమందు ఎచ్చటైనను సంభవించెనా ? | 7 |
| 7) | ఈ అనుభవము నా నిమిత్తము కూడనా ? | 9 |
| 8) | ఈ అనుభవము నేనెట్లు పొందుకొనగలను ? | 10 |
| 9) | ఈ అనుభవము నిమిత్తమై నేను వేచియుండవలసి యున్నదా ? | 10 |
| 10) | పరిశుద్ధాత్మ పొందుకొనకుండ ఆటంకపరచు అడ్డంకు లేమయిన నున్నవా ? | 10 |
| 11) | పరిశుద్ధాత్మలోనున్న బాప్తిస్మమునుగూర్చి ఎట్లు అడుగవలెను ? | 11 |
| 12) | పొందుకొను టెట్లు | 22 |
| 13) | మనము చేయవలసిన మరియొక కార్యము | 13 |
| 14) | నేను వెనువెంటనే అన్యభాషలు మాట్లాడగలనా ? | |
| 15) | పొందిన వరమును సాధకము చేసుకొనుట | 14 |

16) పరిశుద్ధాత్మను పొందుకొనుటకై ఎవరిచేతులనైనను నాపై ఉంచవలసియుండునా ? 14

17) పరిశుద్ధాత్మను పొందుకొనుటకై తరచుగ ప్రార్థించవలయునా ? 15

18) చెప్పిన మాటలనే తిరిగి పల్కించుట 15

19) సాతాను సంబంధమైన భాషలున్నవా ? 15

20) పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొనుటకుముందుగ నీటిబాప్తిస్మము పొందుకొనుట అవసరమా ?

21) విశ్వాసులందరు భాషలలో మాట్లాడుచుండెనా ?

సారాంశము 18

నా సాక్ష్యము 18

# పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుకొనుటెట్లు?

# How to Receive the Baptism with the Holy Spirit

## 1. వివరణ :
(DISCRIPTION)

పరిశుద్ధాత్మలో బాప్తిస్మము అనగా పరిశుద్ధాత్మతో కప్పుకొని యుండుట, నిండి యుండుట, మునిగి నిమగ్నమై యుండుట అని అర్థము. ఇది నీటి బాప్తిస్మము తిరిగి జన్మించుట రక్షణకంటే వ్యత్యాసమయినది. తిరిగి జన్మించునపుడు పొందు పరిశుద్ధాత్మ కంటెను ప్రత్యేకమయినది. ఈ పరిశుద్ధాత్మను పంపి, మనలను దేవుని కుమారులనుగ, కుమార్తెలనుగ పరిగణించెను.

"మరియు మీరు కుమారులై యున్నందున - నాయనా తండ్రీ అని మొరపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయముల లోనికి పంపెను." గలతీ 4 : 6

"దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మ స్వభావముగల వారేగాని శరీర స్వభావము గలవారు కారు. ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్త పుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగిన వారమై మనము అబ్బా తండ్రీ అని మొరపెట్టుచున్నాము." రోమ 8:9-15

ప్రభువైన యేసుక్రీస్తు పునరుత్థానుడైన ఆదివారము రాత్రి శిష్యులందరు, యూదులకు భయపడి ఒక మూయబడిన గదియందుం

డగ యేసుప్రభువు వారికి ప్రత్యక్షమై వారికి ఆయన గాయములను, దెబ్బలను చూపించి మీరు పరిశుద్ధాత్మను పొందుడి అని వారిమీద ఊదెను.

"ఆయన ఆలాగు చెప్పి వారికి తన చేతులను ప్రక్కను చూపగా శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి. అప్పుడు యేసు మరల మీకు సమాధానము కలుగునుగాక. తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. ఆయన ఈ మాటచెప్పి వారిమీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి.
యోహాను 20 : 20-22

వారు తిరిగి జన్మించిన వారై రక్షణయను బహుమానమును దత్త పుత్రాత్మను పొందుకొని యుండిరి.

తదుపరి ప్రభువు తనశిష్యులతో ఈ భూలోకములో నలుబది దినములు సంచరించుచు, అనేక విషయములను గూర్చి బోధించుచు, తండ్రి వాగ్దానము చేసిన పరిశుద్ధాత్మను పంపెదనని చెప్పెను. కనుక మీరు యెరూషలేము పట్టణమందు పరిశుద్ధాత్మ శక్తిని పొందుకొను నిమిత్తమై వేచియుండ ఆజ్ఞాపించెను.

ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపు చున్నాను. మీరు పైనుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను. లూక 24:49

అపోస్తులుల కార్యములందు ప్రభువు తిరిగి ఈ వాగ్దానమును గుర్తుచేయు చున్నారు. యోహాను నీళ్ళలో బాప్తిస్మమిచ్చెను గాని మీరు అగ్నిలోను, పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురనెను.

"ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను. మీరు యెరూషలేము నుండి వెళ్ళాక నా వలన వినిన తండ్రియొక్క వాగ్ధా

నము కొరకు కనిపెట్టుడి. యోహాను నీళ్ళతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.'' అ॥ కార్యములు 1:4-5

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.'' అ॥ కార్య 1:8

పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చునప్పుడు వారు శక్తినొంది యూదయ, సమరయ, యెరూషలేములందును, భూదిగంతములవరకు నాకు సాక్షులై యుందురని చెప్పెను.

## 2. పరిశుద్ధాత్మ బాప్తిస్మమందున్న ముఖ్య ఉద్దేశ్యము: (PURPOSE OF THE BAPTISM WITH THE HOLY SPIRIT)

పరిశుద్ధాత్మ బాప్తిస్మములో నున్న మూల ఉద్దేశ్యము క్రీస్తును గూర్చి బలమైన సాక్షులుగ నుండుటయే. పరిశుద్ధాత్మశక్తి ద్వారా బలమైన సాక్షులుగ నుండి, రోగులను స్వస్థ పరచుటకు, దురాత్మలను వెళ్ళ గొట్టుటకును శక్తిని పొందుదుము.

పరిశుద్ధాత్మతో పాటు అన్యభాషలతో మాట్లాడు వరమును పొందుకొందుము. ఈ అన్యభాషలు మనకు వ్యక్తిగతముగ అతీతమైనవి. అర్థము కానివి. మనము భాషలతో మాట్లాడునప్పుడు పరిశుద్ధాత్మ మన బలహీనతల యందు సహాయము చేయుచుండును. అనేక సమ

యములందు మనమెట్లు యుక్తముగా ప్రార్థన చేయవలయునో తెలియని స్థితి యందుందుము. అట్టి తరుణమున పరిశుద్ధాత్మ మన పక్షముగ ఉచ్చరింప శక్యముగాని మూల్గులతో ప్రార్థించుచుండును.

"అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముగాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు." రోమా 8:26

మనము అన్యభాషలలో ప్రార్థన చేయునపుడు ఆత్మ ప్రార్థన చేయుచుండును.

"నేను భాషతో ప్రార్థన చేసిన యెడల నా ఆత్మ ప్రార్థన చేయును. గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు

1 కొరింథీ 14 : 4

దేవుడు ఆత్మయైయుండెను గావున ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతో ఆరాధించవలయును.

"అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చే యున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను."

యోహాను 4:23-24

మనము పరిశుద్ధాత్మను పొంది భాషలతో మాట్లాడుటయు కూడ ఆత్మతో సత్యముతో ఆరాధించుటయై యున్నది.

## 3. పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువారు ఎవరు ?
## (WHO IS THE BAPTISER IN THE HOLY SPIRIT?)

మత్తయి, మార్కు, లూక, యోహాను, ఈ నాలుగు సువార్తలు ప్రభువైన యేసు క్రీస్తే పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చువాడని తెలుపుచున్నవి.

"మారుమనస్సు నిమిత్తము నేనునీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను. అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు అయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడనుకాను. ఆయన పరిశుద్ధాత్మతోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును."

మత్తయి 3 : 11

"నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చితిని గాని ఆయన పరిశుద్ధాత్మతో మీకు బాప్తిస్మమిచ్చునని చెప్పి ప్రకటించు చుండెను."

మత్తయి 1:8

"యోహాను - నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను; అయితే నాకంటె శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు. ఆయన చెప్పులు వారును విప్పుటకు నేను పాత్రుడనుకాను. అయన పరిశుద్ధాత్మతోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును. లూక 3:16

"నేను ఆయనను ఎరుగనైతిని గాని నీళ్ళలో బాప్తిస్మమిచ్చుటకు నన్ను పంపిన వాడు - నీవెవని మీద ఆత్మ దిగివచ్చి నిలుచుట చూతువో ఆయనే పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిచ్చువాడని నాతో చెప్పెను." యోహాను 1:33

## 4. ప్రభువిప్పుడెక్కడ నుండెను :
## (WHERE IS JESUS NOW ?)

అయన తండ్రి కుడి పార్శ్వమున ఆసీనుడై తండ్రి వాగ్ధానము చేసిన పరిశుద్ధాత్మతోను పొంద అపేక్షించు వారందరి పైకి పంపశక్తిని పొందియుండెను.

"కాగా ఆయన దేవుడి కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు."

అ॥ కార్యములు 2:33

పాత నిబంధన గ్రంథములో యోవేలు ద్వారా ప్రవచించబడిన ప్రవచనము యొక్క నెరవేర్పు ఇదే. తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును, మీ కుమార్తెలను ప్రవచనములు చెప్పుదురు. మీ ముసలివారు కలలు కందురు. మీ యౌవనులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారి మీదను పనికత్తెల మీదను నా ఆత్మ కుమ్మరింతును."

యోవేలు 2:28-29

అంత్య దినములలో సమస్త శరీరులమీద తన ఆత్మను కృమ్మరించుదుననియు, తమ కుమారులు, కుమార్తెలు ప్రవచించెదరనియు, యవ్వనులు దర్శనములు చూతురనియు, వృద్ధులు కలలు కందురనియు ప్రవచించెను.

"అంత్యదినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులను, మీ కుమార్తెలును ప్రవచించెదరు. మీ యౌవనులకు దర్శనములు కలుగును. మీ వృద్ధులు కలలు కందురు. ఆ దినములలో నా దాసులమీదను, నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు."

అ॥కార్యములు 2:17-18

## 5. ఈ అనుభవమెప్పుడు సంభవించెను :
## (WHEN DID THIS EXPERIENCE FIRST OCCUR?)

ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులందరి యెదుట మేఘములో కొనిపోబడెను. తరువాత శిష్యులందరు 10 దినముల వరకు యెరూష

లేమునందు ఏక మనస్సుతో కనిపెట్టుకొని యుండగ పెంతెకోస్తను పండుగ దినము బలముగ వీచుధ్వని వారు కూడియున్న ఇల్లంతయు నిండుకొనెను. మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడి నట్టుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ, అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మవారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడి నట్టుగా వారికి కనబడి. వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

అ॥ కార్యములు 2 : 2 - 4

ఈ శబ్ధము వినగ, ఆ ఊరి యందున్న ప్రజలందరు ఇదేమిటో యని ఆశ్చర్యముతో అచ్చట కూడి యుండిరి. వారందరు అనేకమైన భాషలకు చెందినవారు. శిష్యులందరు అన్యభాషలతో మాట్లాడుట విని ఆశ్చర్యచకితులైరి. శిష్యులు భాషలతో మాట్లాడుచు దేవుని యొక్క ఆశ్చర్యకరమైన కార్యములను వివరించుచుండిరి. కొందరయితే అపహాస్యము చేసిరి. మరి కొందరు దేవుడు వాగ్ధానము చేసిన పరిశుద్ధాత్మను క్రుమ్మరించి యున్నాడని దేవుని మహిమపరచిరి.

## 6. ఈ అనుభవమును నూతన నిబంధన గ్రంధమందు ఎచ్చటైనను సంభవించెనా ? (DID THIS EXPERIENCE OCCUR ELSEWHERE IN THE NEW TESTAMENT ?)

అపును పిలిప్పు సమరయ వెళ్ళి దేవుని వాక్యమును ప్రకటించినపుడు అక్కడ విశేషమైన అద్భుతములు సంభవించెను. నమ్మిన వారందరు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి. తదు

పరి అపోస్తులుల వారిమీద చేతులుంచగ అందరు పరిశుద్ధాత్మతో నింపబడిరి. గారడీవాడైన సీయోను ఈ కార్యమును చూచి ఆశ్చర్య పడి పరిశుద్ధాత్మ అనువరమును కొన ఆశించి యుండెను.

"సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూష లేములోని అపోస్తులులు విని, పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్థన చేసిరి. అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగి యుండలేదు. వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొంది యుండిరి.

అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి. అపోస్తులులు చేతులుంచుట వలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి వారి యెదుట ద్రవ్యము పెట్టి - నేనెవని మీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధా త్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను."

అ॥ కార్యములు 8:14-19

మరియు శతాధిపతియైన కొర్నేలి ఇంటియందు అన్యజనులు సహితము పరిశుద్ధాత్మతో నింపబడి అన్యభాషలు మాటలాడుట కను గొనగలము.

"పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్న వారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను. సున్నతి పొందిన వారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్య జనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి.

అ॥ కార్యములు 10:44-46

ఎఫెసు నందు, కొంతమంది యోహాను శిష్యులను అపొస్తలుడైన పౌలు కలుసుకొని యేసును గూర్చి ప్రకటించెను. యేసు క్రీస్తు నామమున వారు బాప్తిస్మము పొందిన తదుపరి, పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారి మీద దిగగా వారందరు అన్య భాషలతో మాట్లాడుటకు, ప్రవచించుటకు మొదలు పెట్టిరి.

"అపొల్లో కొరింథులో నున్నప్పుడు జరిగినదేమనగా పౌలు పై ప్రదేశములలో సంచరించి ఎఫెసునకు వచ్చి కొందరు శిష్యులను చూచి మీరు విశ్వసించినప్పుడు పరిశుద్ధాత్మను పొందితిరా! అని వారి నడుగగా వారు పరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతియే మేము వినలేదని చెప్పిరి. అప్పుడతడు అలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారు యోహాను బాప్తిస్మమును బట్టియే అనిచెప్పిరి. అందుకు పౌలు - యోహాను తన వెనుక వచ్చువాని యందు అనగా యేసునందు విశ్వాసముంచ వలెనని ప్రజలతో చెప్పుచు మారుమనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనని చెప్పెను. వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము పొందిరి. తరువాత పౌలు వారి మీద చేతులుంచగా పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలలో మాటలాడుటకును, ప్రవచించుటకును మొదలు పెట్టిరి. వారందరు ఇంచుమించు పండ్రెండుగురు పురుషులు

అ॥ కార్యములు 19:1-6

## 7. ఈ అనుభవము నా నిమిత్తము కాదనా ?
## (IS THIS EXPERIENCE FOR ME ?)

అవును క్రీస్తు మృతులలో నుండి లేచెనని విశ్వసించు ప్రతి విశ్వాసి నిమిత్తము ఏర్పాటు చేయబడిన అనుభవమై యున్నది.

## 8. ఈ అనుభవమును నేనెట్లు పొందుకొనగలను ?
## (HOW DO I RECEIVE THIS EXPERIENCE?)

రక్షణ వలె ఇదియు దేవుని బహుమానమై యున్నది. రక్షణ నొందుటకు మనమెట్లు విశ్వసించితిమో పరిశుద్ధాత్మను పొందు కొనుటకు భాషల వరమును పొందుటకును విశ్వసించవలసి యున్నది.

## 9. ఈ అనుభవము నిమిత్తమై నేను వేచియుండవలసి యున్నదా ?
## (DO I HAVE TO TARRY FOR THIS EXPERIENCE?)

అవసరములేదు. నీ హృదయము దేవునితో సరిగ నున్నచో దేవుని వరమైన ఆ పరిశుద్ధాత్మ వరమును ఇప్పుడే నీకనుగ్రహించును "అటువలె మీరును అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాని కియ్యబడును. వెదకు వానికి దొరకును. తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకుప్రతిగా పామునిచ్చునా? గుడ్డునడిగితే తేలునిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీపిల్లలకు మంచియీవులనియ్య నెరిగి యుండగా పరలోకమందున్న మీతండ్రి తన్ను అడుగువారికిపరిశుద్ధాత్మనుఎంతోనిశ్చయముగా అనుగ్రహించుననెను."లూక 11:9-13

## 10. పరిశుద్ధాత్మ పొందుకొనకుండ ఆటంకపరచు అడ్డంకులేవైయైన నున్నవా ?
## (CAN THERE BE BLOCKAGES WHICH COULD PREVENT ME FROM RECEIVING THIS EXPERIENCE?)

అవును. ఈ క్రిందనీయబడిన ఆటంకములను గుర్తించుము.

1. ఒప్పుకొనని పాపము
2. నిజమైన పశ్చాత్తాపము లేకపోవుట

3. క్షమించరాని తనము
4. భూతవిద్య, చిల్లంగి తనములందు సంబంధము కలిగి యుండుట.
5. ఇతరులపట్ల దురుద్దేశ్యమును కలిగి యుండుట, తల్లిదండ్రులను గౌరవించక పోవుట.
6. అవిశ్వాసము, సందేహము
7. భయము
8. మనస్సు అడ్డగించుకొనుట.
9. తప్పుడు సిద్ధాంతములు
10. దేవునిపై నున్న విశ్వాశమునుండి తొలగి తనపై తానే ఆధారపడి జీవించుట మొదలగున్నవి.

## 11. పరిశుద్ధాత్మలో నున్న బాప్తిస్మమును గూర్చి ఎట్లు అడుగ వలెను ? (HOW TO ASK THE BAPTISM WITH THE HOLY SPIRIT)

1. దేవుని సన్నిధికి వెళ్ళి నీ పాపములన్నియు ఒప్పుకొని దేవుని యొక్క క్షమాపణనొందు కొనుము.
2. యేసుక్రీస్తును నీ ప్రభువుగ, రక్షకునిగ అంగీకరించుము
3. నీ జీవితములో నీ వింకను ఎటువంటి పాపము, ఇంద్రజాలక విద్యలను కలిగియుంటివేమో అను విషయమును తెలుసుకొనుటకై పరిశుద్ధాత్మను అనుమతించుము.
4. దేవుని వాక్యము పరిపూర్ణముగ సత్యమయినదనియు, ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఆ వాక్యము మనకు దీవెనను కలిగించునని విశ్వసించవలయును.

5. ఒక చిన్న ప్రార్థనను ఇట్లు చేయుము.
పరలోకమందున్న తండ్రీ, ప్రభువైన యేసుక్రీస్తు నామమున నేను సమస్తమైన చిల్లంగి తనమును, మాంత్రి విద్యలకనుబంధమైన విద్యలను విసర్జించుచున్నాను. అదే రీతిలో నా తల్లి దండ్రులు, పూర్వీకులు అవలంభించిన ఈ సమస్తలను కూడ విసర్జించుచున్నాను. నా మనస్సును అడ్డగించు సమస్త భయము, పిరికితనము, సందేహములను, విడనాడుచున్నాను. ప్రభువైన యేసూ, నన్ను నీ పరిశుద్ధాత్మతో నింపుము.

## 12. పొందుకొనుటెట్లు ?
## (HOW TO RECEIVE?

నీవు మోకరించి కండ్లు మూసుకొని తండ్రి కుడి పార్శ్వమందు పరిశుద్ధాత్మను అనుగ్రహించు అధికారమును పొందిన యేసుక్రీస్తునందు నీ దృష్టి నుంచుము. మనము యిట్లు చేయుటద్వారా నెమ్మదియైన రీతిలో దేవుని సమాధానము మన హృదయములందు స్థానము చేసుకొనును. మనము ఆయనతో చెప్పు దాని విషయమై చింతించరాదుగాని, ఆయన యిచ్చు నూతన భాష కొరకై ఎదురు చూడవలయును. అప్పుడు మనము నింపబడి మన అంతరంగము జీవ జలముతో నిండి పొర్లి ప్రవహించుటకు ప్రారంభించును.

"నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు. నేనువానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను" యోహాను 4:14

మనము మోకరించి ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి ప్రార్థించునపుడు మనలో పరిశుద్ధాత్ముడు ప్రవేశించి తన కార్యమును జరిగించునపుడు మనము అనుమతించవలయును. ఆయన నదీ ప్రవాహమువలె మనలోనికి వచ్చి, మన నోటిని నింపి యితర భాషలతో మననోటి నుండి బయలు వెడలును.

## 13. మనము చేయవలసిన మరియొక కార్యము :
## (WE MUST DO SOMETHING)

ఏ కార్యమును బలవంతముగ చేయమని దేవుడు ఒత్తిడి చేయడు. అదే రీతిలో మనము పరిశుద్ధాత్మను గూర్చి కనిపెట్టున పుడు మనము చిన్న పిల్లలవలె తెరువబడిన మనస్సుతో మన నోరు తెరచి బయటకు మాటలాడవలయును. అవసరమయితే మన నోటి నుండి బయలు వెడలు మాటలద్వారా నిర్మించి అన్యభాషలతో మాట్లా డవలయును. ఇట్లు చేయునపుడు మన మనస్సుకు నాలుకకున్న సం బంధము త్రెంచి వేయబడి, మనము మాట్లాడనపేక్షించు మాటల యందు నాలుక స్వాధీనతను పోగొట్టుకొనును. మనము చిన్నపిల్లల వలె క్రీస్తు నిమిత్తము మూర్ఖులవలె చిన్న చిన్న శబ్దములను చేయుచు మన హృదయము దేవునిపట్ల ఎత్తబడుచుండును. పరిశుద్ధాత్ముడు మన నాలుకను స్వాధీనపరచుకొని అన్యభాషలు అనే వరమును ప్రసాదించును.

## 14 నేను వెనువెంటనే అన్యభాషలు మాట్లాడగలనా?
## (SHOULD I EXPECT TO SPEAK IN TONGUES IMMEDIATELY?)

మాట్లాడగలవు. నీవు వెనువెంటనే అన్యభాషలు మాటలాడ గలవు ఇది దేవుడనుగ్రహించు వరమైయున్నది. అయితే కొంతమంది సిగ్గుచే, మరి యితర కారణములద్వార ఈ వరమును త్వరితముగ విని యోగించలేదు కనుక నీవు నీస్వఇచ్ఛాను సారముగ ప్రభువునందు కనిపెట్టి ఆయన నడిపింపునకై కనిపెట్టుట మంచిది. నీవు ఇట్లు చేయుటద్వార దేవుడు నీకు సుందరమైన భాషలను అనుగ్రహించును. ప్రారంభమున ఇవి నీకు అర్థవంతమైనవిగ కాన్పించవు. అయినను బాధపడనవసరములేదు.

## 15. పొందిన వరమును సాధకము చేసుకొనుట :
## (PRACTISING THE GIFT)

నీవు పొందిన భాషలు బహు ధారాళముగ ప్రవహించు పర్యంతము నీవు సాధన చేయవలసి యున్నది. ఇది అంతయు వట్టిభ్రమ నీవు నిజముగ పరిశుద్ధాత్మను పొందలేదని సాతానుడు నిన్ను మోస గించ ప్రయత్నించును. నిరంతరము ప్రభువునందు విశ్వసించుము. త్వరితముగ ఈ జీవనుల అనుభవము నీ హృదయాంతరంగము నుండి ప్రవహించుట ప్రారంభించును. నీవు నీ మనస్సుతో ఎల్లు ప్రార్థించుట తెలియని స్థితియందుందువో ఆత్మయందు దేవునితో ముఖాముఖిగ మాట్లాడగలవు. నీ మనస్సు యొక్క ఆలోచనల వలన ఆ ప్రార్థనలు ఎన్నటికినీ ఆటంకపరచబడనేరవు. నీవు పరిశుద్ధాత్మశక్తి ద్వారా అన్యభాషలతో మాట్లాడునపుడు నీవు దేవునితో బహుధారాళమైన మార్గములో ప్రార్థించగలవు.

## 16. పరిశుద్ధాత్మను పొందుకొనుటకై ఎవరి చేతులనైనను నాపై ఉంచవలసి యుండునా ?
## (DO INEED HANDS LAID UPON ME TO RECEIVE THE BAPTISM WITH THE HOLY SPIRIT?)

అవసరములేదు. చాలమంది వారి వారి పడక గదులయందు మరితర స్థలములలో ప్రార్థించుటద్వార ఈ సంపుదలను పొంది యుండిరి. కొంతమంది దేవుని మహా వరముగ ఉచితముగ తామున్న స్థలమునందే పొందుకొని యుండిరి. అయితే చాలమందికి యితరుల నుండి గొప్ప సహాయమును అవసరమై యున్నది. అందువలన కొందరు విశ్వాసులు పరిశుద్ధాత్మనుపొందగోరు వ్యక్తులపై చేతులుంచుట అవసరము అగుచుండును. యితరులపై చేతులుంచునపుడు సాతాను నుండి వచ్చు ఎటువంటి ఆటంకములను అడ్డగించగలము.

## 17. పరిశుద్ధాత్మను పొందుకొనుటకై తరచుగ ప్రార్థించవలయునా ?

**(CAN IBE PRAYED FOR MORE THAN ONCE?)**

అవును ఎంత వరకు మనము విశ్వాస హృదయమును కలిగి విశ్వాసముపై ఆధారపడి పనిచేయుదుమో అంతవరకు అనగ మనము పొందు పర్యంతము అన్యభాషలు వచ్చు పర్యంతము ప్రార్థించవలసినదే. ఎల్లవేళల మనము విశ్వాసముపై ఆధారపడి ప్రార్థించి కార్యమును సాధించవలయును. విశ్వాసమూలము కానిదేదో అది పాపము.

"అనుమానించువాడు తినిన యెడల విశ్వాసము లేకుండ తినును. గనుక దోషియని తీర్పు నొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము." రోమ 14 : 23

మనము కోరిన దానిని పొందుటకు విశ్వసించి ఆవిశ్వాసముపై ఆధారపడి పని చేయవలయును.

## 18. చెప్పిన మాటలనే తిరిగి వల్లించుట :

**(REPAATING WORDS)**

పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొంది భాషలు మాట్లాడగోరు విశ్వాసులు మొదటిగ వినిన మాటలనే పదే పదే వల్లించుట సంభవించుచుండును. కొన్ని దినముల తరువాత వారు పొందిన భాషలనే మాటి మాటికి వల్లించుట సంభవించుచుండును. ఇట్లు సంభవించని యెడల వెంటనే ఆమాటలను ఆపివేసి, మన నోరు నూతన మాటలతో నిండుకొనునట్లు పరిశుద్ధాత్మను మన హృదయములోనికి అనుమతించి ఆ నూతన మాటలను అన్యభాషలలోనికి మార్చుకొనవలయును.

## 19. సాతాను సంబంధమైన బాషలున్నవా ?

**(IS THERE SUCH A THING AS A DEMONIC TONGUE?)**

అవును ఉన్నవి. విశ్వాసుల పరిశుద్ధాత్మను పొంది జీవించుటను సాతాను అసహ్యించుకొనును. కొన్నిసార్లు పరిశుద్ధాత్మను

పోలిన వేరొక ఆత్మను మనపైకి పురికొల్ప ప్రయత్నించుచుండును. కొన్ని తరుణములందే ఇట్లు సంభవించును గాని లోకములో నున్న వాని కంటె మనలో నున్నవాడు బలవంతుడని నమ్మవలయును. సాతానుని శక్తి కంటె దేవుని శక్తి బలమైనది. దీనికున్న ఆనవాలు ఏదనగా వ్యక్తులు తమ స్వాధీనము నుండి తొలగిపోయి మంత్రించిన స్థితిలోనికి పోవునట్లగుపించుచుండును. ఇట్లుసంభవించినచో ప్రార్థించు వ్యక్తిని వెంటనే ఆపి, తిరిగి నూతన పరిశుద్ధాత్మ అభిషేకము కొరకై ఎదురుచూచునట్లు కనిపెట్టవలయును.

ఇట్లు చేయుట వలన ఆ వ్యక్తి తిరిగి పరిపూర్ణ పరిశుద్ధాత్మను ఆధీనతలోనికి ప్రవేశించి పరిశుద్ధాత్మ శక్తిద్వారా నూతన భాషలను మాట్లాడగలడు. దురాత్మ వదలి పోయిన పిదప ఈ విధముగ చెప్పిన వచనములనే పలుమారు చెప్పనవసరత యుండదు.

## 20. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకొనుటకు ముందుగ నీటిబాప్తిస్మము పొందుకొని యుండుటఅవసరమా? (DO INEED TO BE BAPTISED IN WATER BEFORE I RECEIVE THE BAPTISM WITH THE HOLY SPIRIT?)

అంతగ అవసరములేదు. ప్రభువైన యేసును రక్షకునిగ అంగీక రించు నిమిత్తమై సూచనగ నీటి బాప్తిస్మమున్నది. నీటి బాప్తిస్మము తీసుకొనక పోయినను ప్రభువును స్వీకరించి చేర్చుకొనిన వ్యక్తుల పరి శుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకొన గలరు.

"పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్న వారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను. సున్నతి పొందిన వారిలో పేతురితో కూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్య జనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి. ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుం డగా వినిరి. అ॥ కార్యములు 10 : 44-46

## 21. విశ్వాసులందరు భాషలలో మాట్లాడుచుండిరా ?
## (DO ALL BELIEVERS SPEAK IN TONGUES?)

లేదు. చాలమంది బైబిలును విశ్వసించు విశ్వాసులు, భాషలు మాట్లాడకుండగనే స్వర్గమునకు పయనించుచున్నారు. అన్యభాషలు అనునది ఒక వరమనే గుర్తించవలయును. ఇది ప్రతి విశ్వాసి పొందన పేక్షించు వరమై యున్నది. అయితే చాలమంది ఈ వరమును తమ తమ సంఘ సిద్ధాంతముల ద్వార నిర్లక్ష్యము చేయుచున్నారు. ఈ వరమును ప్రభువు నుండి పొందనపేక్షించు విశ్వాసులు మొదటిగ అన్ని పరిస్థితులు సమయములందు ప్రేమ భావమును, సమస్త విశ్వాసుల యెడల భాద్యతను కలిగి జీవించవలయును. అన్యభాషల వరమును పొందుకొనుట ద్వార మనము ఇతర విశ్వాసుల కంటె అత్యధికులముగ నుందుమనికాదు. దేవుడు ఆయన అనుగ్రహించిన వరము బట్టి మనలను తీర్పు తీర్చడుగాని, పొందుకొనిన పరిశుద్ధాత్మ ఫలమును బట్టియే తీర్పు తీర్చును. అవేవనగ ప్రేమ, దీర్ఘశాంతము, మంచితనము, విశ్వాసము, ఆశానిగ్రహము, శాత్వికము, సమాధానము సంతోషము అనునవి.

అయితే ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము, ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు

గలతి 5:22-23

నా గత 15 సంవత్సరముల అనుభవములో నేను చూచినట్లుగ పరిశుద్ధాత్మ నింపుదలనొంది, భాషల మాట్లాడనపేక్షించు విశ్వాసులను తగిన రీతిలో తీర్చిదిద్ది బోధించిన యెడల వారు ఎల్లవేళల ఈ వరమును పొందుకొనుచునే యుందురు. మరియు ఈ భాషల వరమును పొందిన విశ్వాసుల యొక్క హృదయము ప్రభువుపట్ల బహుగ తెరువబడి దేవునితో గొప్ప అనుబంధమును కలిగి యుందురు.

## సారాంశము :
## (SUMMARY)

మనమెల్ల వేళల ప్రేమగలిగి దేవుని ప్రభువైన యేసుక్రీస్తును ప్రేమించవలసి యున్నది. దేవుడు మనకు ఆత్మీయ వరములను దయ చేయును. నా యొక్క వ్యక్తిగత అనుభవమును బట్టి నేను చెప్పునదే మనగ, మనము వాటిని బహుగ అపేక్షించినచో అవి మనకు లభించును.

"ప్రేమ కలిగి యుండుటకు ప్రయాస పడుడి. ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి. 1 కొరింథీ 14:1

## నా సాక్ష్యము :
## (MY TESTIMONY)

15 సంవత్సరముల క్రితము నేను పరిశుద్ధాత్మతో నింపబడి, అన్యభాషవరమును పొందుకొనినప్పుడు నాతోపాటు నా భార్య, నా నలుగురు బిడ్డలు ఈ అనుభములోనికి నడిపింపబడిరి. మా వివాహ బంధము వెంటనే సరిచేయబడెను. మా బిడ్డలతో నున్న సంబంధమును మెరుగుపరచబడెను. మేమున్న గృహమునందే ప్రార్థన కూటమును ప్రార్థించవలెనని పరిశుద్ధాత్ముడు నా భార్యను ప్రోత్సాహపరచెను. ఈ విధముగ ఎనిమిది సంవత్సరములకు, వారము వెంబడి వారము మా గృహమునకు వచ్చువారి సంఖ్య పెరిగి వందల వేలలోనికి నడిపింపబడెను. చాల సంవత్సరముల వరకు సంవత్సరమునకు 100 మీటింగులు నడిపించుచు, అనేక బహిరంగ సువార్త కూటములను లెక్కింప సఖ్యముగాని వివిధ దేశములలో నడిపించుట సంభవించెను. నా జీవితములో పరిశుద్ధాత్మ బాప్తిస్మము లేకుండిన యెడల నేనిట్లు నడిపింపబడి యుండలేకపోయెడిది. నా యొక్క ప్రార్థన పరిస్థితి బహుగ మార్పు చెందెను. నా ప్రకృతి సంబంధమైన ఆత్మతోగాక, పరిశుద్ధాత్మ శక్తితో ప్రార్థించుటకు మొదలు పెట్టితిని.

భాషలు, పరిశుద్ధాత్మ నింపుదల లేకుండ దేవుడిచ్చు ఈ పరిచర్యను నేనెన్నటికిని జరిగించలేను.

# ABOUT THE BOOK

In this book a clear exposition is given as to the meaning of the Baptism with the Holy Spirit and how to receive this experience. It is written in simple, clear language with ample scriputure references clearly set out.

For anybody seeking to move into this deeper experience with God through jesus Christ, this book will be a great help.

Bill Subritzky also deals with various questions which arise in connection with this experience and answers these questions with clarity.

# ABOUT THE AUTHOR



In this book, Evangelist, Bill Subritzky, who has world-wide ministry of evangelism with sings following, explains his understanding of the Baptism with the Holy Spirit.

Bill Subritzky has spoken to many hundreds of thousands in meetings throughout Asia, North America, and the South Pacific, and in the course of his ministry has seen tens of thousands baptised with the Holy Spirit.

Bill Subritzky, is an Angelican by background and was for many years a senior partner of a very successful law practice in Auckland, New Zealand. In addition, he founded one of the largest home building and development companies in New Zealand.

In 1971 he had a conversion experience and was baptised in the Holy Spirit. Since then, with his wife and members of his family he has ministered widely as an evangelist with a healing and deliverance ministry.

He is a much sought after speaker and has been featured in four world conventions of the Full Gospel Businessmen's Fellowship. He has ministered in Christian Churches of many demoninations. During his ministry there have been many instances of miraculous healings and deliverances as the Lord has confirmed the Word with signs following.

He is also the author of the successful books "Receiving the Gifts of the Holy Spirit" and "Demons Defeated."